


## ఆవాలతో శ్రీరాముని భారీ చిత్రం

**గజ్వేల్, మార్చి 30 (ప్రభాతవార్త):** శ్రీరామ నవమిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు గురువారం ఆవాలతో ఎనిమిది అడుగుల శ్రీరాముని చిత్రాన్ని అత్యద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మూడు రోజుల పాటు భక్తితో చిత్రాన్ని చిత్రించానని తెలిపారు. రామ నామమే శాశ్వతమని ప్రతి ఒక్కరూ రామకోటి వ్రాయాలని కోరారు. రెండు రోజుల పాటు భక్తుల సందర్శనార్థం సత్యసాయిబాబా దేవాలయంలో ఉంచనున్నట్లు తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## చీలపల్లిలో ఘనంగా శ్రీరామ నవమి

**ఝరాసంగం, మార్చి 30, ప్రభాతవార్త:** మండలంలోని చీలపల్లి గ్రామంలో గురువారం ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఎస్ రామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగిరెడ్డి, అనిల్‌రెడ్డి రాజు, హరీష్, అనిల్‌కుమార్, మచ్చూరి అంజన్న తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### భారతీ నగర్‌లో...

**రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్‌పరిధిలో గురువారం శ్రీరామనవమి పురష్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్, బొంబాయి కాలనీ, అన్నమయ్య ఎన్క్లేవ్, ఎంఐజి కాలనీ రామాలయం, వివేకానంద మైదానాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించి స్వామి వారి దర్శించుకున్నారు. కార్యక్రమంలో భారతీ నగర్ కార్పోరేటర్ సింధు ఆందర్శ్‌రెడ్డి దంతపులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## వారం పది రోజుల్లో గొర్రెల పంపిణీ ప్రారంభం

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంత్రి హరీష్‌రావు కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ జాతి సంపదను సృష్టిస్తున్న కుర్మలు అంటే సిఎం కెసిఆర్‌కు ఎంతో గౌరవమన్నారు. వారం పది రోజుల్లో 1.75 లక్షలతో రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా త్వరలోనే సాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట నుంచి ఇర్కోడు వరకు నాలుగులైన్ల రహదారి బట్టర్‌ప్లై లైట్లతో ముస్తాబు చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ ఇవ్వడంతో కుర్మ సామాజిక వర్గంలో బాల్య వివాహాలు బంద్ అయ్యాయని చెప్పారు. అనంతరం గ్రామంలో స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన మెదక్ జిల్లా

### -మెదక్ జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు

### -ఉత్తమ పంచాయతీలుగా ప్రగతి ధర్మారం, చిప్పల్‌తుర్తి గ్రామాలు

**మెదక్ అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా మరోసారి అవార్డుల్లో ఆదర్శంగా నిలిచిందని, జిల్లాకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు వచ్చాయని తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయితీలుగా జిల్లాలోని మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామం, నర్సాపూర్ నియోజకవర్గంలోని చిప్పల్‌తుర్తి గ్రామాలు రాష్ట్ర స్థాయిలో అవార్డులకు ఎంపికయ్యాయన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో విశేష కృషి చేసినందుకుగాను చిప్పల్‌తుర్తి గ్రామానికి అవార్డు ఎంపికయ్యిందని అన్నారు. ఇక గ్రామ పంచాయితీ నుండి చిన్న పిల్లల సంరక్షణ, బర్త్ డే సెలబ్రేషన్స్, ఆడపిల్లలకు గ్రామ పంచాయితీ నుండి సుకన్య సంయోజన పథకంకు ఆర్థిక చేయూత అందించడంలో ప్రగతి ధర్మారం ఆదర్శంగా నిలిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైందని మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. ఉత్తమ గ్రామ పంచాయితీలుగా నిలిచిన రెండు గ్రామాలను మంత్రి అభినందించారు. ప్రజలకు సుపరిపాలన దిశగా సేవలు అందించినప్పుడే గ్రామాలు ఐక్యతగా నిలుస్తాయని మంత్రి హరీష్‌రావు తన సందేశంలో పేర్కొన్నారు. నేడు అవార్డులు పొందిన చిప్పల్‌తుర్తి, ప్రగతి ధర్మారం గ్రామాలు మరిన్ని గ్రామాలకు స్ఫూర్తిగా నిలవాలనిఇ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేలకు, భాగస్వామ్యం అయిన రెండుల గ్రామాల ప్రజలను, విశేష కృషి చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను మంత్రి అభినంధిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, మార్చి 30ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో వేదపండితులు భాష్యం మధుసూదనాచారి, దేశాయిపేట లింగంశర్మ, కృష్ణమూర్తిశర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి రాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు, భోజన ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్వామివారిని దర్శించుకుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్, పురుషోత్తం, నగరం మల్లేశం, నంది శ్రీను, బద్రీనాథ్, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

### ప్రాచీన రామాలయంలో...

మెదక్ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని ప్రాచీన రామాలయంలో గురువారం రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ మేఘమాల రామ్‌చరణ్‌యాదవ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేద పండితులు వైద్య రాజుశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ వేడుకలు జరిగాయి. కళ్యాణంలో బ్రాహ్మణవీధివాసులే కాకుండా పట్టణంలోని అనేక మంది భక్తులు తరలి వచ్చి స్వామి వారి కళ్యాణ వేడుకలు చూసి తరించిపోయారు. కళ్యాణం అనంతరం రామ న్మాస్మరణతో భజనలు, కీర్తనలతో భక్తులు మైమరిచిపోయారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం జరిగింది.

## జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భూంపల్లి

**దుబ్బాక, మార్చి 30, ప్రభాతవాత్త:** సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో భూంపల్లిగ్రామం ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య, గ్రామ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్‌లను మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తమ నివాసంలో శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్దే తమ లక్ష్యంగా పని చేస్తున్న గ్రామ పాలక వర్గానికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ముందుముందు కూడా ఇలాంటి అవార్డులను మరిన్ని సాధించాలన్నారు. ప్రజా సేవలో ఉన్న వారికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, వార్డు సభ్యులు, నాయకులు ధర్మారం బుచ్చయ్య, కుమార్, బాల్తె వెంకటేషం, ఉడిది రాజు, దుబ్బారాజం,ఎండి హైమద్, తిప్పనబోయిన రామ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ భాగ్యలక్ష్మి బక్కివెంకయ్యలను సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

# కమనీయంగా శ్రీరాములోరి కల్యాణం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లాలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని గురువారం శ్రీసీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. జిల్లాలోని హనుమాన్, శ్రీరాముని దేవాలయాల్లో శ్రీసీతారాముల కల్యాణం వైభవం నిర్వహించారు. శ్రీసీతారాముల కల్యాణాన్ని వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రామదాసు కీర్తనలతో ఊరు, వాడ మార్మోగింది. జిల్లా కేంద్రంలోని స్థానిక దోభిగల్లిలోని రాముల గుడిలో పచ్చని పందిళ్ళ కింద వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కల్యాణం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోశారు. పట్టణ ప్రముఖులు, వేలాది మంది భక్తులు సీతారామాలను సందర్శించుకున్నారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయం,పంచముఖి హన్మాన్, గణేష్‌నగర్, ప్రశాంత్‌నగర్, శ్రీనివాసకాలనీ, శ్రీనగర్‌కాలనీ,నాసర్‌పురా, హన్మాన్ దేవాలయాల్లో, శ్రీషిర్డిసాయిబాబా, రామాలయం, పార్వతీ మాత దేవాలయాల్లో పచ్చని పందిళ్ల కింద వేద మంత్రోచ్చరణలు నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. రాముని గీతాలతో సీతారాముల కల్యాణ ఉత్సవ పాటలతో సిద్దిపేట హోరెత్తింది. ఆయా దేవాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి...

శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని వివిధ దేవాలయాల్లో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొన్నారు. పట్టణంలోని పారుపల్లి వీధిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణాన్ని మంత్రి పాల్గొని వీక్షించారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రావిచెట్టు హనుమాన్ దేవాలయం, పాత గంజి దాసాంజనేయ దేవాలయం, హౌజింగ్ బోర్డుకాలనీ, శ్రీనగర్‌కాలనీ, హరిప్రియనగర్, శివాజీనగర్, గణేష్‌నగర్, హనుమాన్‌నగర్ హనుమాన్ దేవాలయల్లో నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్‌నగర్ ప్రసన్నంజానేయ స్వామి దేవాలయంలో హనుమంతుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి గద, పట్టువస్త్రాలను సమర్పించి సీతారాముల కళ్యాణ్యంలో పాల్గొన్నారు.అలాగే గాంధీనగర్, షిర్డీ సాయిబాబా సంతోష్‌నగర్ అష్టలక్ష్మీ నరసింహస్వామి, సుభాష్‌నగర్, కాళ్లకుంట కాలనీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఇందిరానగర్‌కాలనీల్లోని శ్రీహనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణంలో పాల్గొని అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### సిద్దిపేట రూరల్ మండలంలో...

**సిద్దిపేటరూరల్/నంగునూరు/చిన్నకోడూరు/తొగుట కొమురవెల్లి/బెజ్జంకి/కోహెడ మార్చి30, ప్రభాతవార్త**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని అయా గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సిఎం స్వగ్రామమైన చింతమడక పట్టాభి రామయ్య ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణం కనులపండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో సిఎం సమీప బంధువులు బాల కిషన్, కల్వకుంట్ల వంశీధర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన పెద్దలకు సర్పంచ్ హంసకేతన్‌రెడ్డి తో పాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీదేవిపల్లిలో...

కాగా సిద్దిపేట రూరల్ మండలపరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో శ్రీసీతారామ కళ్యాణం భజన మండలి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేందర్‌రెడ్డి, గౌటి బాబేష్, బండి శివకుమార్, బింగి యాదగిరి, కనకయ్య, రాజిరెడ్డి, అంజనేయులు, బొమ్మల లచ్చన్న, పోతేల మల్లేశం, దొంగల తిరుపతి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### నంగునూర్‌లో...

శ్రీరామనవమిని పురస్కరించుకుని నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేదమంత్రోచ్చరణలు, శ్రీరామ జయరామ నినాదాలతో హోరెత్తించారు. నంగునూర్‌లోని తోకలగుట్ట పై వెలసిన సీతారాముల దేవాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు సీతారాములకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నంగునూర్ సీతారాముల ఆలయ చైర్మన్ కో రమేష్‌గౌడ్ పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో కోల మహేందర్‌గౌడ్, జయపాల్‌రెడ్డి, దేవులపల్లి కనకయ్య, సిద్దు దుర్గయ్య, అశోక్, రామంజం, తోకల మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు. రాజగోపాల్‌పేటలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి పెండ్లి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

### పాలమాకులలో శోభాయాత్ర

మండలపరిధిలోని పాలమాకుల గ్రామంలో గురువారం శ్రీరామనవమి పురస్కరించుకొని యువత సీతారాముల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌లపై తిరుగుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలయ్య, కనకరాజు, అశోక్‌గౌడ్, సంతోష్, పర్శురాములు, భూపాల్, రాజయ్య, అంజనేయులు, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

### చిన్నకోడూరులో...

చిన్నకోడూరు, నారాయణరావుపేట మండల్లాలోని జక్కాపూర్, చంద్లాపూర్‌లోని రంగనాయకుల స్వామి గుట్టలో, చిన్నకోడూరు శేరిపల్లి హనుమాన్ దేవాలయంలో గుర్రాల గొంది తదితర గ్రామల్లో వేద మంత్రోచ్చారణల మధ్య పచ్చని పందిళ్ల కింద మంగళ వాయిద్యాలు మోగుతుండగా శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తులు తండోపతండలుగా తరలివచ్చి కళ్యాణన్ని తిలకించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోనేరు శివాలయంలో శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అలయ నిర్వాహకులు పానుగంటి శైలజనరసింహచారి, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, జంగిటి శ్రీనివాస్, కొత్త శంకర్, కోరమేన పెద్ద రాజు, చందన శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కొముురవెల్లిలో...

కొమురవెల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీ రామనవమి సందర్భంగా అదివారం శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.హనుమాన్ దేవాలయాలను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో, అంజనేయస్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ చైర్మన్ గీస బిక్షపతి పట్టు వస్త్రాలు, తలంబ్రాటు సమర్పించారు. కార్యక్రమంలో అలయ అధికారులు శ్రీనివాస్‌శర్మ, నీల శేఖర్, అంజయ్య, అర్చకులు సాంబయ్య, రవి, భాస్కర్, వినయ్, వేదపండితులు పాలక మండలి సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బెజ్జంకిలో...

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని అయా గ్రామాల్లో రామనవమి ఉత్సవాలు కనుల పండుగగ జరిగాయి. మండల కేంద్రంతో పాటు తోటపల్లి, గాగిల్లాపూర్, దాచారం గ్రామాల్లోగల రామాలయాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సీతారాములకల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తొగుటలో...

మండల కేంద్రమైన తొగుటతొపాటు తుక్కాపూర్, పెద్ద మాసంపల్లి, వెంకట్రావుపేట, గోవర్ధనగిరి గ్రామాల్లో శ్రీరామ నవమి పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గుడికందుల గ్రామంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

### కోహేడలో...

మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కోహేడలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. కోహేడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



గణేష్‌నగర్‌లో అంజనేయ స్వామికి గద, పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న మంత్రి హరీష్‌రావు



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ

### సిద్దిపేట పట్టణంలో...

సిద్దిపేట జిల్లా కేంద్రంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చక్రధర్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ప్రసాదాలు స్వీకరించారు. అలాగే 2వ వార్డు నర్సాపూర్‌లో నిర్వహించిన కళ్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అరోషికరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చిన్నకోడూరు మండలంలో...

**చిన్నకోడూరు, మార్చి 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రామరాజ్యం తలపించే విధంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లాపరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకొని రంగనాయకస్వామి దేవాలయంలో గురువారం శ్రీసీతారాముల కళా ్యణం కనుల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీరాముని దీవెనలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రంగనాయకసాగర్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో రంగనాయక సాగర్ ద్వారా రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురగోని చంద్రకళ రవి గౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, అల్లీపూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, బిఆర్ఎస్‌వి నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పద్మావతి

## విద్యార్థులకు చిరుధాన్యాలపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**సంగారెడ్డి, మార్చి 30, ప్రభాతవార్త:** పోషణ పక్షంలో భాగంగా సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పిల్లలకు చిరుధాన్యాల మీద వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ అధికారి పద్మావతి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత మీద,పోషకాహారం మీద, వ్యక్తిగత పరిశుభ్రత, పోషణ పంచసూత్రాలు, చేతుల పరిశుభ్రత, 18 సంవత్సరాల వయస్సు నిండకుండా జరిగే పెళ్లిళ్ళ వల్ల జరిగే అనర్థాల గురించి, రక్తహీనత గురించి, చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. చిరుధాన్యాలలో పిండి పదార్థాలతో పాటు పీచుపదార్థాలి, ఇరుము, ప్రోటీన్ పోషక విలువలు అధికంగా ఉంటాయన్నారు. పిల్లలకు చిరుధాన్యాలు ప్రదర్శించడం జరిగింది. పిల్లలందరి చేత పోషణ ప్రతిజ్ఞ చేయించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అందరికీ తెలియజేయాలని పిల్లలకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి... కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి వేడుకలను గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, మయూరి, కాకతీయ, రామచంద్రారెడ్డి, ఓల్డ్ రామచంద్రాపురం కాలనీల్లో నవి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామనవమి వేడుకలను పురుష్కరించుకుని ఆయా కాలనీల్లో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం కాలనీలో జరుపుకున్న సీతారాములోరి కళ్యాణోత్సవంలో పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కళ్యాణోత్సవాన్ని ఆసక్తిగా తిలకించి సీతారాముల దర్శనం చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్పనగేశ్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేశ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## పటాన్‌చెరులో వైభవంగా రాములోరి కళ్యాణం

### -పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దంపతులు

**పటాన్‌చెరు, మార్చి30 ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని భక్తుల జయజయ ధ్వానాల మధ్య జై శ్రీరామ్ నినాదాల హోరులో పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవం అంగరంగం వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. గురువారం ఉదయం పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు మేళతాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కళ్యానోత్సవం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఎమ్మెల్యే జీఎంఆర్ సూచనలకు అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సౌకర్యాలు కల్పించారు. పటాన్‌చెరు పట్టణం మొత్తం విద్యుత్ దీపాల వెలుగులతో నిండి పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజవకర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో నిర్వహించి సీతా రాముల కళ్యాణోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పోరేటర్ సపాన్‌దేవ్, ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

### బండ్లగూడలో...

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం

**పటాన్‌చెరు, మార్చి30 ప్రభాతవార్త:** జిన్నారం మండలం సోలక్‌పల్లి గ్రామంలోని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పుండగగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీనాయకులు, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీకాంత్‌రెడ్డి, వార్డు సభ్యులు జగన్‌రెడ్డి, నారాగౌడ్, నరేందర్‌రెడ్డి, ఆది మల్లేష్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాములను సన్మానించిన ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఎంఆర్ఎస్ కర్మాగారం కార్మికుల యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎంజి రాములును సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ గురువారం ఘనంగా సన్మానించారు. అంతకు ముందు డిడిఎస్ డైరెక్టర్ స్వర్గీయ పివి సతీష్ సమస్మరణ సభలో పాల్గొని సతీష్ పాత పంటల కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిక్కీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి యల్ జనార్ధన్, పాపన్న, అంజి, అవరింద, సుశాంత్, భూమన్ స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.




హుగ్గెల్లి రాములను సన్మానిస్తున్న ఢిల్లీ వసంత్ దృశ్యం



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వివిధసంఘాల నాయకులు

## దొంగతనం చేస్తే దళితులను చంపేస్తారా.?

### - నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

### - దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక నిజనిర్ధారణ బృందం డిమాండ్

**గుమ్మడిదల, మార్చి 30, ప్రభాతవార్త:** వైరు దొంగతనం చేశాడని ఒక దళితుడిని రాత్రాంత చిత్రహింసలకు గురి చేసి కరెంట్ షాక్ పెట్టి మరీ చంపడం అమానవీయమని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ అహ్మద్‌లు ఆందోళన వ్యకం చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో ఇటీవల దొంగతనం నెపంతో బేగ బుడగ జంగం కులానికి చెందిన దళితుడైన మల్లేష్‌ను హత్య చేసిన ఘటనపై గురువారం డిబిఎఫ్, హెచ్ఆర్ఎఫ్ నిజనిర్ధారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేయడంతోనే ఇలాంటి ఘటనల్లో దళితులు బలిపశువులు అవుతున్నారని ఆరోపించారు. మల్లేష్‌ను శనివారం నాడు అర్ధరాత్రి పొలం కాడ కొంత మంది రైతులు పట్టుకొని చిత్రహింసలకు గురి చేస్తూ జాతీయ రహదారిపై ఉన్న రైతు సంఘం వద్ద 40 మందికి పైగా మూకుమ్మడిగా దాడి చేసి రైతు సంఘం భవనం ముందు నిర్భంధించి కరెంట్ షాక్ పెట్టి కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యపై పోలీసులు హత్య, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులు నమోదు చేసినప్పటికీ నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు తాత్సారం ప్రదర్శించం తగదన్నారు. నింధితులు కొందరినీ తప్పించేందుకు కుట్రలు ప్రారంభమయ్యాయని మండిపడ్డారు.

బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి..

బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ఎనిమిది లక్షల 25వేల రూపాయల నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణ సహాయంగా బియ్యం, నూనె, పప్పు దినుసులు అందించాలని కోరారు. బాధిత కుటుంబంలో ముగ్గురు పసిపిల్లలు ఉన్నారని వారిని వెంటనే సంక్షేమ గురుకులాల్లో చదివించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత మహిళకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పెన్షన్ అందించాలని కోరారు. గ్రామంలోని బేడ బుడగ సంఘం కులానికి చెందిన దళితులకు ఉపాధిహామీ కార్డులను అందించకపోవడం సిగ్గుచేటని వెంటనే జాబ్‌కార్డులను అందజేసి పని కల్పించాలని, భూపంపిణీ చేయాలని, డబుల్ బెడ్ రూమ్‌లను నిర్మించాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు లేక తిండి దొరకక ఇలాంటి చిన్న దొంగతనాలు చేస్తూ దళితులు హత్యలకు గురికావడం బాధాకరమన్నారు. ప్రభుత్వమే ఉపాధి అవకాశాలు కల్పిస్తే దళితులు ఆత్మగౌరవంతో బతుకుతారని, తెలంగాణ రాష్ట్ర సమితి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా దళితులకు మూడెకరాల భూమిని ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. దళితులకు భూములు కేటాయిస్తే ఆత్మగౌరవంతో బతికేవారని, ప్రభుత్వం చేయని పని వలన ఈ రోజు దొంగలుగా ముద్రవేస్తూ సమాజం మూకుమ్మడిగా దాడి చేసి హత్య చేసిందన్నారు. ఈ ఘటనలో మొదటి ముద్దాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.



సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ వేడుకల దృశ్యం

## ఘనంగా సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ వేడుకలు

**పెద్దశంకరంపేట, మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీసరస్వతి శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని సర్పంచి సత్యనారాయణ, ఎస్ఐ బాలరాజ్‌లు అన్నారు. గురువారం శ్రీసరస్వతి శిశుమందిరంలో నిర్వహించిన విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో హాజరై మాట్లాడారు. శిశు మందిరాలు దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. శిశు మందిరాల్లో జాతీయ విద్యా బోధనతో పాటు సాంస్కృతిక రంగాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. పెద్దశంకరంపేటలో 1980 సంవత్సరంలో శిశుమందిరం ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరప్ప, పాఠశాల కమిటీ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, సభ్యులు బొడ్ల ప్రకాశం, సాయిలు, పున్నయ్య, ఉప సర్పంచి దశరథ్, రవివర్మ, సంగమేశ్వర్, జైహింద్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణమూర్తి, సీతారామారావు, సతీష్‌గౌడ్, ప్రభాకర్, గాండ్ల సర్వేశ్వర్ పాల్గొన్నారు.

## కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్‌ను నిషేధించాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని రామాలయంలో జీవో వేస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఇండ్లలో జరిగే శుభకార్యక్రమాలకు ప్లాస్టిక్ వస్తువులు నిషేదించి,స్టీల్ వస్తులతోపాటు భూమిలో కరిగేపోయో వస్తులనే వాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్యంలేని వాతావరణాన్ని అందించాలని సూచించారు. అనంతరం శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు స్టీల్ పాత్రలలో ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య,కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్,కోమటి స్వర్ణలత,భాగ్యరెడ్డి,పున్న లావణ్య,చిత్తారి పద్మ,గోవింద రవి,దొడ్డి శ్రీనివాస్,బొల్లి కల్పనశ్రీనివాస్, సరోజన, రత్నమాల, బొజ్జ హరీష్,వాల సుప్రజనవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్..**

పట్టణంలోని రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యతో పాటు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులను విస్మరిస్తున్న పాలక ప్రభుత్వాలు

**-దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లక్ష్మణ్**




మాట్లాడుతున్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

**హుస్నాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విస్మరిస్తున్నాయని దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని దళిత హక్కుల పోరాట సమితి సిద్దిపేట జిల్లా 2వ మహాసభలు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జిల్లా నిర్మాణ బాద్యులు గడిపె మల్లేష్‌తో కలసి మాట్లాడుతూదేశంలో రైతులు తీవ్రమైన కుల వివక్షతో బాదపడుతున్నారని సామాజికంగా,న్యాయపరంగా వారిని రక్షించడంతో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అణగారిన కులాల హక్కులను సంక్షేమాన్ని ప్రోత్సహిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. జిల్లా కార్యదర్శి బాలమల్లు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగనున్న దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటిని గురువారం పట్టణంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ, కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్, కొమురయ్య, జేరిపోతుల జనార్ధన్, పద్మ, రజిని, స్వరూప, రాజ్‌కుమార్, సంగెం మధు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష మొక్కుల కోసం విద్యార్థుల ఆలయ సందర్శన

**హుస్నాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :** వచ్చే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశంతో విద్యార్థులను వర్గల్‌లోని సరస్వతి దేవి ఆలయానికి తీసుకెల్లి మొక్కులు చెల్లించుకున్నట్లు నవ భారత్ ఇంగ్లీష్ మీడియంపాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవి తెలిపారు. గురువారం ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న ఆయన విద్యార్థులతో కలసి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వారిని ఆలయానికి తీసుకెల్లి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినిష్,ఇంచార్జ్ జయ పాల్గొన్నారు.

**క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎస్ఐ**

**అక్కన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్ఐ తాండ్ర వివేక్ అన్నారు.గురువారం మండలంలోని రామవరం జిల్లాపరిషత్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాద్యాయులురాలు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ వనపర్తి స్వప్ననరేష్,ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆట, పాటలు, నృత్యాలతో అందరిని అలరించారు.అనంతరం పాఠశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనుకయ్య,విద్యాకమిటి చైర్మెన్ శ్రీనివాస్,వార్డు సభ్యులు రాజన్న,భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేద్దాం

**మిరుదొడ్డి, మార్చి 30, ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని బేగంపేటలో ఈనెల 31న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ అవిష్కరణలో పాల్గొంటారని తెలిపారు. దళిత బహుజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, ప్రశాంత్, నవీన్, రజనీకాంత్, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను అభినందించిన ఎంపి

**మిరుదొడ్డి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని భూంపల్లి గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడంతో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మీ వెంకటయ్య, ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్‌ను అభినందిస్తూ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జీడిపల్లి రవి, రాజమౌళిపంతులు, సర్పంచ్ బుచ్చయ్య, నాయకులు దుబ్బరాజం, కృష్ణకుమార్, వెంకటేశం, రాజు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి



కొడిపల్లిలో సీతారాముల కళ్యాణం జరిపిస్తున్న దృశ్యం



శివ్వంపేటలో సీతారాముల ఊరేగింపులో మహేష్‌గుప్త



పెద్దశంకరంపేటలో...



అల్లాదుర్గంలో



కొల్చారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి



సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



విఠలేశ్వరాలయంలో



చిన్నశంకరంపేటలో...

# వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం

**కొడిపల్లి, మార్చి 30,ప్రభాతవార్త:** గురువారం శ్రీరామ నవమినిపురస్కరించుకుని కొడిపల్లిలోగల శ్రీఅభయ సీతా రామాంజనేయ ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి చిలుముల సుజాతమదన్‌రెడ్డి పర్యవేక్షణలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో చిలుముల పద్మనర్సింహారెడ్డి, టియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అంపటి సురేఖ సంతోష్‌కుమార్ దంపతులతో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం జరిపించారు. పూజారి ఫణింద్రశర్మ, రుత్వీకులు దేశాయిపేట మెట్టు రాములశర్మ, సృజన్‌శర్మ, సుమన్‌శర్మ, పురోహితులు కొలాచల రాజేశ్వర్‌శర్మల వేద మంత్రాల నడుమ సీతారాముల కళ్యాణం జరిపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్ గుప్త దాత భక్తులకు అన్నవితరణ చేశారు. కళ్యాణోత్సవంలో హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుముల ప్రతాప్‌రెడ్డి, జిల్లా సినియర్ ఆడ్వకేట్ ఆంజిరెడ్డి, ఎంపిపి రాజునాయక్, వైస్ ఎంపిపి నవీన్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, కొల్చారం, చిలిపిచెడ్ మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటీసిలు, తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ దేవాలయాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకని శ్రీసీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపారు. చారి మెట్లలోని శ్రీసీతారామచంద్ర దేవాలయం, శివ్వంపేటలోని కోదండ రామస్వామి దేవాలయాలను సుందరంగా అలంకరించారు. చాకరిమెట్లలో జరిగిన కళ్యాణ మహోత్సవం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, వామనశర్మ ఆధ్వర్యంలో జరిగింది. శివ్వంపేటలోని శ్రీబగళాముఖి అమ్మవారి బాలాలయంలో ఉపాసకులు వెంకటేశ్వరశర్మ, కోదండ రామస్వామి దేవాలయంలో ప్రముఖ వేద పండితుల వామనశర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త హాజరయ్యారు. స్థానికంగా జరిగిన కళ్యాణోత్సవంలో సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు. చాకరిమట్లలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. చాకరిమెట్లకు హాజరైన ప్రముఖులకు ఆంజనేయశర్మతో పాటు ఈవో సార శ్రీనివాస్ స్వాగతం పలికారు. అదే విధంగా కొతాన్‌పల్లి గ్రామంలో జరిగిన కళ్యాణోత్సవంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచి గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ ఆకుల ఇందిరాశ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనర్సయ్య, వంజరి కందల్, పిట్ల సత్యనారాయణ, ముద్దగళ్ల రాజు, షేక్ అలీ, పత్రాల దేవేందర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, దొడ్లె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేట మండలంలో...**

**పెద్దశంకరంపేట, మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని రామాలయంలో గురువారం శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అలంకరించిన కళ్యాణ మంటపంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో సీతా రాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనక రాజు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మురళీ పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్,చిల్వర్, బహిరన్‌దిబ్బ, చేవెళ్ల తదితర గ్రామాలతోపాటు అల్లాదుర్గంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని వెంకటేశ్వర ఆలయంలో వేద పండితులు శిలాంకోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి వధూవరుల తరపున డి.రోజావినోద్, పురం కిషోర్ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పలు వట్ల ప్రవీన్, కలాయి సంతోష్, ఊరటి శ్రీకాంత్, ఆకుల అనిల్, కలాయి పాండుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి భక్తుడు పురం రాజు ఆలయ అభివృద్ధికి పెద్దఎత్తున విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, మార్చి 30 ప్రభాతవార్త:** కొల్చారం మండలంలో శ్రీరామ నవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొల్చారంలోని శివాలయంలో సర్పంచి ఉమరాజాగౌడ్, గంగసాని వనితరాజిరెడ్డి, ర్యాగళ్ల ఆనంద్ సంగీత, తిమ్మన్నగారి ఆంజనేయులు శకుంతల దంపతులు, తుక్కాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద దొడ్ల లలిత జైపాల్, సంగమ్మ అనంతప్ప, హరిత శరణ్ దంపతులు, వరిగుంతంలో హనుమాన్ మందిరంలో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్ దంపతులు, రాంపూర్ రామాలయంలో ఎంపీటీసీ మమత యాదగిరి దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే రంగంపేట, పైతర, అంసానిపల్లి శెంకటేశ్వర స్వామి ఆలయంలో, కొంగోడ్, జలాల్‌పూర్, పోతిరెడ్డి, ఎనగండ్ల, కోనాపూర్, కిష్టాపూర్, సంగాయిపేట తదితర గ్రామాల్లో స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి కళ్యాణాన్ని నిర్వహించారు. స్వామి వారి కళ్యాన మహోత్సవం సందర్భంగా భక్తులు స్వామి వారికి కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు సీతా రామచంద్రులకు ఒడి బియ్యం సమర్పించారు. భక్తులు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వ ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవంలో బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, నియోజకవర్గ ఓబీసీ కన్వీనర్ తోట్ల ఎల్లం, బాలరాజు, అంసానిపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి వెంకటేశం, బూత్ అధ్యక్షులు రవీందర్‌గౌడ్, జనార్ధన్‌గౌడ్, వంజరి రాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, మార్చి 30, ప్రభాతవార్త:** శ్రీరామ నవమిని పురస్కరించుకోని మండల పరిధిలోని గజగట్లపల్లి, జంగరాయి సూరారం, చిన్నశంకరంపేటతో పాటు వివిధగ్రామాలలో శ్రీసీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కొండాపూర్‌లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మిర్జాపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కళ్యాణోత్సవంలో పాల్గోని పూజలు నిర్వహించారు.

**విఠలేశ్వరాలయంలో...**

**వెల్దుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి సందర్భంగా గురువారం భక్తులు, ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దుర్తిలోని శ్రీవిఠలేశ్వర ఆలయం, శివాలయం, మానెపల్లి, అందుగులపల్లి, ఉప్పులింగాపూర్, మాసాయిపేట తదితర గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవిఠలేశ్వర ఆలయంలో శ్రీసీతారాముల చిత్రపటాలకు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు ఒడిబియ్యం సమర్పించారు. అలాగే సాయంత్రం శ్రీరామచంద్రుని చిత్రపటంతో విఠలేశ్వర ఆలయం నుండి హనుమాన్ చౌరస్తా, బస్టాండ్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా భక్తులు డీజే సౌండ్స్‌తో నృత్యాలు చేస్తూ జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పరిసర ప్రాంత మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అలాగే రథోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..



రామాయంపేట సీతారాములకళ్యాణం జరిపిస్తున్న దృశ్యం

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 30,ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత కమనీయంగా....రమణీయంగా జరిగింది. గురువారం పట్టణంలోని పాండచెర్వు కట్టపై వెలిసిన కోదండ రామాలయంలో పూజారులు కూర్మాచలం సత్యనారాయణ, కూర్మాచలం శ్రీనివాస్,కూర్మాచలం రాఘవాచార్యులతో పాటు వేద పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ జానకీ రాములు ఒక్కటయ్యారు. ఈనెల 26 నుండే ప్రారంభమైన కళ్యాణ ఉత్సవాలు శుక్రవారం జరిగే పూర్ణహుతి హోమంతో ముగుస్తాయి. కాగా ఉదయం 8 గంటలకు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమంతో మొదలైన సందడి 11.15 గంటలకు కళ్యాణం, అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం, అన్నదానం కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం అశ్వరథంపై సీతారాములను బాజాభజంత్రీల నడుమ, డిజె సౌండ్లతో, యువకుల నృత్యాలతో ఎంతో అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు.

**ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షల మంజూరు**

**ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి....**

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణానికి కుటుంబసమేతంగా హాజరైన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కళ్యాణ మహోత్సవంలో సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శ్రీరాముడు ఈ దేశంలోని ప్రతి పౌరుడికి ఆదర్శంగా ఎలా జీవించాలో జీవించి చూపించాడని అన్నారు. కోదండ రామాలయం ఆలయాన్ని అభివృద్ది చేసేందుకు గాను 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి మరో 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు**

**మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్**

శ్రీ సీతారాముల కళ్యాణానికి హాజరైన స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆలయానికి వచ్చే దారి భక్తులకు అనువుగా ఉండడం కోసమని సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి 12 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీతో పాటు పట్టణం ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఏర్పాటుక రూ. 50 వేలు విరాళం

**శివ్వంపేట, మార్చి 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నర్సాపూర్– తూప్రాన్ ప్రధాన రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయా లని దళిత సంఘాల నాయకులు కొంత కాలం నుండి విశ్వ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను దళితులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించిన మహేష్‌గుప్త నేను సైతం అంటూ వెంటనే బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని 50 వేల రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది. ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా అప్పటి వరకు నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభించే విధంగా అందరూ కలిసి శ్రమించాల్సిన అవసరం ఉందని మహేష్‌గుప్త సూచించారు. ఎటువంటి సేవా కార్యక్రమాలు చేసిన తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, ఇసుగారి శ్రీనివాస్, పోచాగౌడ్, కుంట రాజు, పంబాల సంతోష్, జ్యోతి సింహం, కె. లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు ముద్దగళ్ల రాజు, ఖదీర్, షేక్ అలీ, పైనం యాదగిరి, గౌరీశంకర్, దావూద్, అశోక్‌తోపాటు దళిత సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణోత్సవానికి తలంబ్రాలు తీసుకుపోతున్న దృశ్యం

## సాయినగర్ కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

**రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలోని సాయినగర్ కాలనీలో బిహెచ్ఈఎల్ డిపో రోడ్డులో గల సాయి బాబా ఆలయంలో గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆలయ కమిటి చైర్మన్ సి అంజిరెడ్డి తన అర్థాంగి సి గోదావరి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను పురష్కరించుకుని సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి కాలనీ గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అధ్యక్షులు కే లక్ష్మన్, మాజీ అధ్యక్షులు పెంటారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకెలుతున్న తెలంగాణ : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట,మార్చి 30, ప్రభాతవార్త:**

ఇంటింటా సంక్షేమం,అభివృద్ధి అన్నట్టుగా తెలంగాణలో పాలన కొనసాగుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి కామారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. 12లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. అలాగే 5లక్షల వ్యయంతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవనానికి భూమిపూజ చేశారు. గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ముత్యంరెడ్డి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత ప్రజలు కోరుకున్న పాలనను సీఎం కేసీఆర్ ప్రజలకు అందచేశారని అన్నారు. ఇప్పుడు సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం అని, మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందెలా కృషి చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యాల వల్ల తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడ్డదని, రాష్ట్రం ఏర్పడ్డాక



కామారంలో మహిళ సంఘం భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

తాగు,సాగు నీరు, విద్యుత్తు, వివిధ రకాల పెన్షన్లు ప్రజలకు అందిస్తూ పథంలో ముందుకు దూసుకెళ్తుందని, అన్నారు. కామారం గ్రామంలోనే 45 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లను నిర్మించి ఇచ్చామని అన్నారు. మిర్జాపల్లి రైల్వే వంతెన వద్ద కాలు నిర్మాణ పనులు పూర్తికాగానే మరో రెండు నెలలో కాళేశ్వరం నీరు కూడ మండలంలో ప్రవహిస్తుందన్నారు. మండలంలో మిగిలిన పెన్షన్లను త్వరలో మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కామారం సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్, పట్టణ మాజీ సర్పంచి కుమార్ గౌడ్, సోసైటి చైర్మన్ అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సిఎం సహాయనిధి పేదలకు వరంలా ఉందని గుంటిపల్లి సర్పంచ్ పూస హనుమంతు పేర్కొన్నారు. గుంటిపల్లి గ్రామానికి చెందిన కొండ కరుణాకర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా అధిక మొత్తంలో ఖర్చు కావడంతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.28వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం, మండల మాజీ యూత్ అధ్యక్షుడు వీరాగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, మార్చి 30 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన భూమక కరుణాకర్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.47,500 చెక్కును గురువారం లబ్ధిదారునికి స్థానిక సర్పంచ్ భాస్కర్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం సహాయనిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్‌చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిమహేష్, పాపోళ్ళ రాజు, సతీష్, స్వామి, మల్లేష్‌యాదవ్, కరుణాకర్, అనిల్, మల్లేశ్, విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**కొల్చారం, మార్చి 30 ప్రభాతవార్త:** తప్పిపోయిన వృద్ధ మహిళను కుటుంబ సభ్యులకు సురక్షితంగా కొల్చారం పోలీసులు అప్పగించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. కోడి లక్ష్మీ(60) కొల్చారంలోని సార నర్సింలు హోటల్‌లోకి వచ్చి ఏడుస్తున్న క్రమంలో వివరాల కోసం సరైన సమాచారం ఇవ్వపోవడం వల్ల స్థానిక మన తెలంగాణ విలేఖరి అనిల్ కుమార్‌కి తెలపడంతో వెంటనే కొల్చారంలో పోలీసులకు తెలిపారు. బ్లూ కోర్ట్ సిబ్బందితో సాయిబాబా ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని తప్పిపోయిన మహిళ కోడె లక్ష్మీని వారి కుమారుడు కోడె సాయిలు, కోడె రాజులకు వారి అమ్మగారిని ఆమె ఒంటిపై ఉన్న విలువైన బంగారంతో పాటు డబ్బులను హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, హోంగార్డు సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా పోలీసులకు ప్రత్యేకంగా కకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి కార్మికుడి మృతి

**చిన్నశంకరంపేట, మార్చి 30, ప్రభాతవార్త:** బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌రాష్ట్రానికి చెందిన చందన్‌కుమార్ స్నేహితుడు ఆముదకుమార్(40) స్థానికంగాఉన్న రాధస్టీల్ పరిశ్రమలో కూలిపనులు చేస్తు న్నాడు. బుధవారం ఉదయం విదులకువెళ్లి సాయంత్రం వచ్చి పరిశ్రమలోని గదిలో నిద్రపోయాడు. ఉదయం ఆముదకుమార్ పరిశ్రమ ముందు ఉన్న ఖాళి స్థలంలో నిద్రపోయాడు. పక్కనే నిలిచిఉన్న బస్సుడ్రైవర్ ప్రశాంత్ అముద కుమార్‌ను గమనించకుండా అజాగ్రత్తగా నడపడంతో అతని తలపై నుండి బస్సు వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. చందన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.



కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న దృశ్యం

## నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

### ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**కొండపాక, మార్చి 30, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడుపడుతు ఇక్కడ అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గురువారం కొండపాక ఉమ్మడి మండలాల బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల అత్మీయ సమ్మేళనం పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో రాష్ట్రనికి రావాల్సిన రూ॥ 2 లక్షల కొట్ల నష్టం వచ్చినప్పటికిని సీఎం కేసీఆర్ ఎ ఒక్క పథకాన్ని నిలిపివేయకుండా ధైర్యంలో ముందుకు తీసుకెళ్లరని తెలిపారు. ఇరత దేశాల్లో ఉన్న నల్ల డబ్బును తెస్తానని, ఎడాదికి 2 కోట్ల ఉద్యోగావకాశాలు కలిస్తానని చెప్పిన ప్రధాని మోడీ ఎన్నికల్లో ఇచ్చిన ఎ ఒక్క హామిని కుడా నేరవేర్యలేదని అవేదన వ్యక్తం చేశారు. ఎల్ఐసిలో రూ॥ 49 వేల కోట్ల పెట్టుబడి పెట్టి ంచి ప్రజలను మోసం చేశారని అరోపించారు. కార్యకర్తలందరం కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుదామని పిలుపు నిచ్చారు. కుకునూరుపల్లిలో ఈ నెల 31న కార్యకర్తల అతీ ్మయ సమ్మేళన కార్యక్రమం ఉంటుందని, ఎప్రిల్ 2న కొండపాక, 3న మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, మండల రైతు బందు సమితి కన్వీనర్ ర్యాగల్ల దుర్గయ్య, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, వివిధగ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటి సిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యక్రర్తలు, నాయకులు పాల్గొన్నారు.



లక్షీ ్మనరసింహస్వామి దేవాలయానికి విరాళం అందించిన భూమి

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి స్థలం వితరణ

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఐలేని శ్రీనివాస్‌రెడ్డి రూ.50 లక్షల విలువ చేసే 30 గుంటల స్థలాన్ని వారి నానమ్మ తాతయ్యలు రామవ్వ, సీతారాంరెడ్డిల జ్ఞాపకార్థం విరాళంగా అలయ కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఐలేని శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్, నాయకులు చంద్రయ్య, మల్లేశం, పోచయ్య, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**కొమురవెల్లి, మార్చి 30, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండలంలోని రాసులాబాద్ ప్రాథమిక పాఠశాల మొదటి వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. అంతకు ముందు చిన్నారులు అటపాటలతో చూపరులను ఎంతగానో అకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి తలారి కీర్తన కిషన్, జడ్పీటిసి సిద్దప్ప, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాయిత రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, హెచ్ఎం హరీష్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ సుదర్శన్, ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించారు.



అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలి

### దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి

**రాయపోల్, మార్చి 30 ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలని దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేడు జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాయుద్దనౌక గద్దర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా,దరువు ఎల్లన్న, డిబిఎఫ్ శంకర్, శ్రీరాములు తదితరులు విచ్చేస్తున్నారని వారు తెలిపారు. రాయపోల్ మండల ప్రజలు, అంబేద్కర్ వారసులు, బహుజన యువకులు, విద్యార్థి నాయకులు వేలాది మంది పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ప్రకాష్, యూత్ సభ్యులు స్వామి, ప్రశాంత్, భూపాల్, బందెల రాజు, నర్సింగరావు, శేఖర్, నరేష్, బాలకృష్ణ, సందీప్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రాన్ని సందర్శించిన ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** శ్రీరామ నవమి సందర్భంగా నాచగిరి క్షేత్రంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ బూత్ కమిటీల నియామకం

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** వర్గల్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలలో బూత్ కమిటీల నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకే బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను తిరిగి గెలిపించడానికి అహర్నిశలు కష్టపడతామని వారు తెలిపారు. ఈ



నియామకపత్రం అందజేస్తున్న మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**గజ్వేల్, మార్చి 30 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బండారు సంధ్య రాంఫనీందర్‌రావుల చేతులమీదుగా జరిగిన కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి వీక్షించారు. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీ సీతా రామచంద్ర లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రజ్ఞాపూర్‌లోని రామాలయం నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించి అనంతరం ఆలయంలో విగ్రహాలకు విశ్వేక్సన పుణ్యాహవచనము, ఆరాధన చేసిన అనంతరం నూతన కంకణధారణ, యజ్ఞోపవితం, జిలకరబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియను అత్యంత వైభవంగా వేద పండితులు బెజుగామ విఠల్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, లోక్‌సత్తా ఉభయ రాష్ట్రాల కన్వీనర్ బండారు రాంమోహన్‌రావు, స్థానిక కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, మర్కంటి వరలక్ష్మికనకయ్య, పంబాల అర్చనశివకుమార్‌తో పాటు ఆలయ నిర్వాహకులు ప్రొద్దుటూరి శేఖర్, ప్రొద్దుటూరి విశ్వనాథం, బాబోజి సుధాకర్, నాగరాజు, అయిల ఉపేందర్, ప్రొద్దుటూరి భాస్కర్, నరేందర్, ప్రొద్దుటూరి రాజు, గ్రామస్తులు కొనమైన కన్నాయాదవ్, నాచారం డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, కుర్రె మహేందర్‌రెడ్డి, కుర్రె కరుణాకర్‌రెడ్డి, ఎల్లేశం, నర్సింలు, ప్రొద్దుటూరి శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, తుమ్మ నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**

**కొండపాక, మార్చి 30, ప్రభాతవార్త**

శ్రీరామ నవమి సందర్భంగా గురువారం శ్రీ సీతరాములు కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో కుకునూరుపల్లి, లకుడారం, బొబ్బాయిపల్లి, మంగోల్, కోనాయిపల్లి, మాత్‌పల్లి, మేదినిపూర్, తిమ్మారెడ్డిపల్లి, కొండపాక, దుద్దెడ, సిర్సనగండ్ల, ఖమ్మంపల్లి, అంకిరెడ్డిపల్లి, అరెపల్లి, బందారం, వెలికట్టతోపాలు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి రోజు శ్రీ సీతరాములు కల్యాణోత్సం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

**ములుగు మండలంలో...**

**ములుగు, మార్చి 30 (ప్రభాతవార్త):** శ్రీరామ నవమిని పురస్కరించుకొని ములుగు మండల వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించడంతో పాటు శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగులో ఉన్న శ్రీ సీతారామాలయంలో గ్రామానికి చెందిన కడపల నరసింహారెడ్డి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కన్నులపండువగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణాన్ని గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిటిసి హరిబాబుతో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, మార్చి 30 (ప్రభాతవార్త):** శ్రీరామ నవమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు దేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్, పాతూరు గ్రామాల్లో ఆంజనేయస్వామి దేవాలయాల ప్రాంగణంలో శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు లక్ష్మిరాములుగౌడ్, అరుణనర్సింలు గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌గుప్త, నాయకులు శ్యాంసుందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచంద్రం, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డి మండలంలో...**

**మిరుదొడ్డి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయా గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగా నిర్వహించారు. అలాగే అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లిలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు.

**నాచగిరి క్షేత్రంలో...**

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్రంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అందంగా అలంకరించిన ముత్యాల పందిరిలో భక్తుల జయజయ ధ్వానాలు, అర్చకుల వేద మంత్రోశ్చరణలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి, నాచారం గ్రామ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్‌నాయకులు యాదగిరి గౌడ్, గంప శివకుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



మిరుదొడ్డిలో స్వామివారికళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



వర్గల్‌లో స్వామివారికి ఎదుర్కోలు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రజ్ఞాపూర్‌లో స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



కళ్యాణంలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాజమౌళి



దుద్దెడలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించిన దృశ్యం



ములుగులో శ్రీసీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



మర్కుక్‌లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని సన్మానిస్తున్న బాలమల్లుయాదవ్

## బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతికి సన్మానం

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని శ్రీవిద్యాసరస్వతీ శనైశ్చరాలయం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని గురువారం స్థానిక జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విద్యాసరస్వతీ ఆలయంకు జాతీయ స్థాయిలో ఫుడ్ సేఫ్టీ గుర్తింపు వచ్చినందుకు గానూ చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని ప్రత్యేకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే యాదాద్రితో పాటు వర్గల్ మండలకేంద్రంలోని సరస్వతీ ఆలయానికి ఈ గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, బిఆర్‌ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, మార్చి 30, ప్రభాతవార్త:** మండలంలోని శామనాయక్ తండాకు చెందిన రవీందర్ భార్య లక్ష్మిబాయి చికిత్స కోసం గురువారం నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. లక్ష్మిబాయి అనారోగ్యానికి గురవడంతో మెరుగైన చికిత్స అందుకునేలా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి 11వేల రూపాయల ఎల్‌ఓసిని అందచేశారు. మంలో బిఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర ఆలయానికి విరాళం అందచేస్తున్న సునీల్‌కుమార్ జైన్

## వెంకటేశ్వర ఆలయానికి 2.51లక్షల విరాళం

### -దాత సునీల్‌కుమార్ జైన్‌కు సన్మానం

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి పద్మావతి డెవలపర్స్ ఎండి సునీల్‌కుమార్ జైన్ గురువారం 2లక్షల 51వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. ఆలయానికి చేరుకున్న సునీల్‌కుమార్ జైన్ ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయాభివృద్ధికి తన వంతుగా నగదును విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్,చిరు, నాయకులు కృష్ణ, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతరలో బండ్ల ఊరేగింపు

**పాపన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. జాతర ఉత్సవాలను గ్రామ సర్పంచ్ గురుమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దొరువారి బండి సుంకరి కిష్టయ్య బండ్ల ముందు నడువగా పలు సంఘాల బండ్లు అనుసరించాయి. బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని తిలకించారు. జాతరలో నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు పద్మవ్యూహం ఏర్పాటు చేశారు.



శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంలో ఎంపి దంపతులు

## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపి

**దుబ్బాక, మార్చి 30, ప్రభాతవాత్త:** ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామం పోతారంలో శ్రీసీతారాముని కళ్యాణమహోత్సవంలో భాగంగా ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణిలు కలసి శ్రీసీతారాముని కళ్యాణం నిర్వహించడంతో పాటుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దుబ్బాక మండలపరిధిలో చీకోడ్, రామక్కపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముని కళ్యాణ మహోత్సంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ శ్రీసీతారాముని ఆశీస్సులతో సిఎం కేసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేవాలయాల అభివృద్ధికి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దైవభక్తితో పాటు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని యగ్నయాగాలు చేస్తూంది కేసిఆర్ అన్నారు. బాద్రాద్రీలో ప్రతియేట శ్రీసీతారాముని కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, గ్రామాల సర్పంచులు గడిల్ల జనార్ధన్‌రెడ్డి, తౌడ శ్రీనివాస్, చింతల పద్మ ప్రభాకర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బానాల శ్రీనివాస్, జీడిపల్లి రవి, నాయకులు చింతల కృష్ణ, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యే రఘునంధన్ రావు

**దుబ్బాక, మార్చి 30, ప్రభాతవాత్త:**

కార్యకర్తలను పట్టించుకోకుండా కేవలం కమిషన్ల కోసం పనిచేస్తుంది ఎమ్మెల్యే రఘునంధన్ రావు అని జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధానకార్యదర్శి కూతురు (బొట్టు) నర్సింలు ఆరోపించారు. గురువారం దుబ్బాక మండల పరిధిలో పోతారం గ్రామంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి కూతురు నర్సింలు బిజెపి పార్టీకి రాజీనామ చేసి మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో గురువారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా కూతురు నర్సింలు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి మరణాంతరం టిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేసి బిజెపి పార్టీలో చేరడం జరిగింది. నా పని విధానం చూసే పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, బాషలు జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శిగా నియమించారన్నారు. జిల్లా స్థాయిలో పనిచేసే నాకే బిజెపిలో రాఘునంధన్ రావు నాయకత్వంలో గుర్తింపు లేదన్నారు. కార్యకర్తలను పట్టించుకోకుండా కేవలం కమిషన్ల కోసం మాత్రమే ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ఆరోపించారు. లబ్బరి చెప్పులు, జిన్స్‌పైంట్లు వేసుకున్న పోరగండ్లు దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునంధన్ రావుని ఎమ్మెల్యేగా గెలిపించారు. ఎమ్మెల్యేగా గెలిచాకా పోరగాండ్లకు ఏమి లేకుండా చేస్తున్నడన్నారు. స్వగ్రామాన్ని అభివృద్ధి చేసుకోలేని ఎమ్మెల్యే ఇక దుబ్బాక నియోజకవర్గాన్ని ఏలా అభివృద్ధి చేస్తారని ఎద్దేవా చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండల ఏర్పాటు దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి చేసారే తప్ప ఎమ్మెల్యే రఘునంధన్ రావు ప్రమేయమేమి లేదన్నారు. రఘునంధన్ రావుని నమ్ముకుంటే కార్యకర్తలకు చివరికి చిప్పే చేతికస్తుందన్నారు. రఘునంధన్ రావు విధానాలు నచ్చకనే బిజెపి పార్టీకి రాజీనామ చేయడం జరిగిందన్నారు. దుబ్బాక అభివృద్ధి కేవలం సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమని గ్రాహించి బిఆర్‌ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, నాయకులు మండల యాదగిరి, ధర్మారం బుచ్చయ్య, చింతల కృష్ణ, స్వామి,బాల్తె వెంకటేషం, కూతురు కుమార్, మండల సుమన్, బండి మురళి, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, దుబ్బారాజం, ఎల్కపల్లి స్వామి, జీడిపల్లి సురేష్, జీడిపల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సింహులుకు బిఆర్‌ఎస్ పార్టీకండువ కప్పుతున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

### చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మేఫేయిర్ విల్లాస్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ నాయకులు భూపాల్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.వేసవికాలంలో బాటసారులకు చలి వేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, చలి వేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన భూపాల్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ ఛైర్మన్ రాములు గౌడ్, బిఆర్‌ఎస్ అధ్యక్షులు దేవుందర్‌యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.


**THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**

**A.S No: 206 of 2022**

**Between:**

Pochigari Yadamma @ Jogu Manemma and others

**.... Appellants/Plaintiffs.**

**AND**

Pochigari Balamma (died) and others

**... Respondents/Defendants.**

To,

1. Pochigari Manikyam, S/o: late Yellaiah, aged 58 years, R/o: H.No:2-86, Isnapuram (V). Patancheru (M). Sangareddy District.
2. Pochigari Shobha @ Kurma Laxmi, W/o: Shankaraiah, aged 49 years, R/o: H.No:1-13, Isdresham Village, Patancheru Mandal, Sangareddy District.
3. G.Jagath Rao, S/o: Narsing Rao, aged 52 years, R/o: H.No:3-5-76/10, Plot No:621. Vivekananda Nagar, KPHB, Kukatpally, Hyderabad.

Sir/Madam,

Please take notice that the above named Appellants have filed an appeal vide A.S. No. 206 of 2022 before the Hon'ble High Court at Hyderabad aggrieved by the Judgement and Decree passed in O.S. No. 02 of 2018 on the file of Hon'ble V Addl. District & Sessions Judge Medak at Sangareddy for seeking Partition and Separate possession. You are hereby directed to appear in A.S. No. 206 of 2022 before the Hon'ble High Court at Hyderabad in person or through a Counsel on or before 18-04-2023 failing which, appropriate orders will be passed in the above A.S. No. 206 of 2022 without any further notice to you.

(BY ORDER OF THE COURT)

**PALLE SRIHARINATH**
Counsel for Appellants.
High Court at Hyderabad
**Mobile No. 8919131415**

**Dt. 28-03-2023**
**Hyderabad.**

